**రాత్రి మూడింటి వరకు చదువుతూ కుర్చుండటం వల్ల, లేచేసరికి పది దాటింది. ఒళ్ళంతా వేడిగాను, బరువుగానూ తలంతా దిమ్ముగానూ మనస్సంతా డల్ గానూ వుంది. వొళ్ళు నొప్పుల్ని సుతిమెత్తగా ఒత్తే ప్రియురాలిలా! కిటికీలో నుండి వస్తున్న చలికాలంనాటి ఎండ.**

రాత్రి పారేసిన అరటి తొక్కల్తో సిగరెట్టు పీకల్తో రూమంతా చిందర వందరగా గజిబిజిగా వుంది. రాత్రి చదువుతూ, చదువుతూ నిద్రపోయినప్పటి పుస్తకమూ, కాళ్ళ దగ్గరి బ్లాంకెటూ క్రింద పడిపోయి వున్నాయి. టేబుల్ ల్యాంపు వెలుగుతూనే వుంది. లారెన్స్, ఇలియట్, నెరుడా, శ్రీశ్రీ, చలం, రావిశాస్త్రి నన్ను చూసి నవ్వినట్టుగా షెల్ఫ్‌లోని పుస్తకాలు. తలుపు దగ్గర ఆ రోజుటి పేపరు పడివుంది.

సెలవులు కనుక రూంమెట్ వాళ్ళ వూరెళ్ళాడు. ఆయనుంటే రూంఇలా చిందర వందరగా వుండక పొయ్యేది. ఎప్పటికప్పుడు నీట్‌గా సర్దిపెట్టేవాడు. ఉదయమే ఆయన లేస్తాడు కనుక సిగరెట్టు పీకల్తో అరటి తొక్కల్తో గది ఈ విదంగా వుండక పోయేది. సెలవులైన ఇంటికి వెళ్ళలేదుతను. ఇలియట్‌ని, నెరుడాని, శ్రీశ్రీని, చలాన్ని నమిలి మింగెయ్యాలని, ఓ అద్భుత కావ్యం రాయాలని, ఇంటికెళ్తే బంధువులు స్నేహితుల్తో ఓ క్షణం రికామో వుండదు. సెలవులు కనుక హాస్టల్‌లో భోజనం వగైరాలు ఏవీ లేవు, అయినా సిటీలో భోజనం చేస్తూ హాస్టల్‌లో వుంటున్నాను. యూనివర్సిటీలోని 'డి' హాస్టల్ చిట్టచివరగా వున్న ఈ రూంలని ఎవరూ ఇష్టపడరు. ఎవరో నేనూ నా రూంమెట్ లాంటి వాళ్ళు తప్ప. పదడుగులు వేస్తేనే వచ్చే రెండు క్యాంటీన్లు, ఎదురుగా కనిపించే ల్యాండ్‌స్కేప్ గార్డెన్ టాగోర్ ఆడిటోరియమ్, దగ్గర్లోనేవున్న అమెరికన్ లైబ్రరీ. కామ్‌గా కనిపించే తార్రోడ్డు, పూల వాసనల్ని తీసుకొని వచ్చే అందమైన గాలి ఇదీ మారూం వాతావరణం. ఈ రూం నాకు చాలా ఇష్టం. నాకోసం ఈ రూం సెలక్ట్ చేసాడు మా రూంమెట్. కాలకృత్యాలు ముగించుకుని ఆరోజు పేపర్ని తిరగేసి ప్రెస్ దగ్గరి క్యాంటిన్‌కి వెళ్ళాను. చెట్ల క్రింద కుర్చీలు. చెట్ల సందుల్లో నుండి వస్తున్న కొంత వేడి, కొంత నీడ ఆనందంగా వుంటుందక్కడ. ఈ మద్య ఈ టైంకి చాలాసార్లు ఈ క్యాంటీన్‌కి వెళ్తున్నాను. ఈ సమయానికి అక్కడ వేడి వేడి సమోసాలు వుంటాయి. నే వెళ్ళగానే, నా ప్రమేయం లేకుండానే సలీమ్ ముందుగా సమోసాలు, తరువాత టీ ఆ తరువాత సిగరెట్టు డబ్బా తెచ్చాడు. సిగరెట్టు పాకెట్టు తీసుకుంటూ ఇరువై రూపాయిల నోటిచ్చాను. పదమూడు రూపాయిలు తిరిగి ఇచ్చాడు. పోస్ట్‌మాన్ ఇవ్వాళ కూడ రాలేదు. రమణ వూరెళ్తుంటే నాన్నకి చెప్పి డబ్బు పంపించమని చెప్పాను. వాడు వెళ్ళి పదిరోజులైంది. ఇంత వరకి కబ్బులు రాలేదు. వాడితో చెప్పి పంపేబదులు ఓ కార్డుముక్క రాసినా బాగుండేది. వాడు చెప్పాడో లేదో. ఇంటికి ఉత్తరం రాయడమంటే మరీబద్దకం తనకు. ఎవరి దగ్గర నన్నా అప్పు తీసుకుంటావనుకున్నారేమో. హైదరాబాద్ లో ఓ నలుగురైదుగురు దగ్గరి బందువులున్నా వాళ్ళ దగ్గరెప్పుడు తను డబ్బులు తీసుకోలేదు. అత్యవసరం వుంటే వాళ్ళ దగ్గర తీసుకోమని నాన్న చెప్పాడు కూడా. నాన్న వచ్చినప్పుడు తప్ప వాళ్ళ దగ్గరికి ఎప్పుడూ వెళ్ళలేదు. జేబులో డబ్బు తక్కువగా వున్నా, ఈ రోజు గడుస్తుందన్న ధైర్యం. అప్పు సంగతి రేపు పోస్ట్‌మాన్ వచ్చి వెళ్ళిన తర్వాత ఆలోచిద్దామమకున్నాను. టైం చూస్తే పన్నెండవుతుంది. బ్రిటీష్ లైబ్రరీకి వెళ్ళి, సాయంకాలం వరకు అక్కడ చదువుకుని. సిద్దార్ధకి వెళ్ళి భోజనం చేసి రావాలని నా ప్లాన్. అందుకని లైబ్రరీకి బయల్దేరాను.

సాయంత్రం ఆరుగంటల వరకు లైబ్రరీలో వుండి. ఆకలి విపరీతంగా అన్పించడం వల్ల సిద్దార్ధ హోటలన్నా రణగొణధ్వనుల్తో నిరంతరం మండే ఇరానీ హోటల్లన్నా కూడా ఇష్టమే తనకి. తనది విచిత్రమైన మనస్తత్వం. తన మనస్సెప్పుడు ఏదో ఆలోచనల్తో పరుగెడ్తూనే వుంటుంది. ఓ అసంపూర్తి గీతమో, ఓ అసంపూర్తి కథో ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వుంటాను. ఓ సారి ఇలాగే ఆలోచిస్తూ బస్సుకోసం వెయిట్ చేస్తున్నాను. మా దగ్గరి బంధుఒకామే రెండు మూడుసార్లు పల్కరించి, చివరికి తట్టి పల్కరించేవరకు మాట్లాడలేదట. తరువాత ఏదో మాట్లాడాను. ఏంవుంటాయి ఆమెతో తనకి మాటలు. తన మాటలు పొగ మంచులా, మబ్బులు క్రమ్మిన ఆకాశం వలే అస్పష్టంగా వుంటాయని అందరూ అంటారు. వాళ్ళకి అర్దంకాకపోతే నేనేం చెయ్యాలి. ఆ తరువాత ఓ పదిరోజులకి అమ్మ దగ్గరి నుంచి ఓ పెద్ద ఉత్తరం వచ్చింది. ఆ సాహిత్యమంతా చదివి చదివి పిచ్చి వాడినైపోతున్నానని కొంచెం కోపంగానూ, మరీ బాధగానూ రాసింది అమ్మ. మా బంధువుపై కోపం వచ్చింది. ఈ ఆడవాళ్ళు మరీ చిన్న విషయాల్ని గోరంతలు కొండంతలు చేస్తారు. అలా అర గంట నడిచిన తరువాత సిద్దార్ధ వచ్చేసింది. సిద్దార్ధలో భోజనం చెయ్యాలా లేక ముందుకెళ్ళి ప్రశాంత్‌లో బిర్యానీ తినాలా సంశయం. సంశయాల కౌగిట్లోనే కాలం చచ్చిపోతూవుంది. చివరికి సిద్దార్ధలోకే దారి తీసాను. ఈ హోటల్ ఇష్టమేకాని, ఈ హోటల్ మేనేజర్‌ని చూస్తేనే అసహ్యం నాకు. వాడి కళ్ళనిండా వల్గారిటీ సముద్రాలు, వాడు నోరు తెరిచినప్పుడల్లా మొసలి నోరు తెరిచినట్టుగా అనిపిస్తుంది. ఈ హోటల్‌కి తనెప్పుడూ ఒంటరిగా వస్తాడు. ఎవరితో సంబంధం లేకుండా ఓ మూలకి కూర్చుని కాఫీ తాగడం తనకల వాటు. హోటల్నిండా నాలాంటి యువకులు. వాళ్ళంతా హాయిగా, ఆనందంగా అమ్మాయిల్తో మాట్లాడుతూ కాఫీలు తాగుతున్నారు. తన గుండెల్లో గుండుపిన్ను కదుల్తున్న బాధ. అందరి యువకుల్లా తనెందుకు వుండ లేక పోతున్నాడు, వాళ్ళలా తనెందుకు జీవితాన్ని లీడ్ చెయ్య లేక పోతున్నాడు, వాళ్ళంతా ఆడవాళ్ళతో హాయిగా నవ్వుతూ తుళ్ళుతూ గడుపుతున్నారు. తనెందుకిలా? చాలామంది ఆడవాళ్ళు తనతో స్నేహంగా వుండటానికి ప్రయత్నించినా తనెప్పుడూ దూరంగానే వుండేవాడు, ఎందుకో.

**సిద్ధాంతమా? జీవితమా? అన్న ప్రశ్న తలెత్తితే మనిషి ఎప్పుడూ జీవితంవైపే తలవొగ్గుతాడు. ఎందుకంటె సిద్ధాంతం జీవితాన్ని ప్రభావితం చెయ్యలేదు కాబట్టి. ఈ నిజాన్ని తెలుసుకున్నాక మనపై మనకే కలిగే అసహ్యాన్ని ఏ ధర్మామీటర్‌తో కొలవగలం?**

జింబో

రెండు రోజుల క్రితం ఈ హోటల్లోనే జరిగిన ఓ సంఘటన గుర్తొచ్చింది. ఆరోజు తన టేబిల్‌కి ఎదురుగా ఓ జంట కూర్చున్నారు. ఎక్కడా స్థలం లేక. హాయిగా సరదాగా మాట్లాడు కుంటున్నారు, ఎలాంటి మొహమాటం లేకుండా. ఇంకా వాళ్ళకి పెళ్ళి కలేదని అర్ధమైంది తనకి. సడెన్‌గా ఓ ప్రశ్న అడుగాలనిపించి సీరియస్‌గా అడిగాడు.

“మీరు ఆమెని పెళ్ళి చేసుకుంటారా, లేక సరదాగా తిరిగి వూరుకుంటారా”

“ఉద్యోగం రాగానే పెళ్ళి చేసుకుంటాము” కాన్ఫిడెంట్‌గా సమాదానం చెప్పాడు. ఏ మాత్రం తత్తర పడలేదు.

తనైతే అలా చెప్పకపోయేవాడు, తత్తర పడేవాడు, ఏదో అబద్దం చెప్పేవాడు “నీకెందుకూ” అని కసిరి కొట్టేవాడు.

భోజనం చేస్తున్నానే, కానీ ఒంటరి తనం ఫీలింగ్ మనస్సుని తొలచి వేస్తుంది. ఇంతమంది జనంలో మునిగిన తను ఒంటరే. ఇన్ని కేరింతల జలపాతాల మధ్య




# అసహ్యం

తను ఒంటరే. ఒంటరినన్న ఫీలింగ్ రాగానే భయం వేసింది. పర్నేసులోని బొగ్గులా ఒంటరితనం ఫీలింగ్ మనస్సునిండా మండుతుంది. భోజనం అయిపోయింది కాని ఫీలింగ్ అలాగే వుంది.

ఒంటరితనం ఆలోచనల్లో మునిగిన నేను. నా కెదురుగా వచ్చి కూర్చున్న అమ్మాయిని గమనించనే లేదు. ఆ అమ్మాయికి ఇరువై రెండు సంవత్సరాలు వుంటాయనుకుంటాను. కొనదేరిన ముక్కు ఎర్రటి పెదాలు, సూటిగా చూసే కళ్ళు. అందంగా అన్పించింది.

ఆమెకేసి అలాగే చూస్తూ కూర్చున్నాను. బేరర్ వస్తే "ఓ కాఫీ" చెప్పాను. నామాట పూర్తికాక ముందే "రెండు కాఫీ" తీసుకుని రమ్మని చెప్పింది. ఆలోచనల్లో పడిపోయాను. ఆమెతో ఎక్కడా పరిచయం వున్నట్టు గానీ, ఎక్కడా చూసినట్టుగానీ అన్పించలేదు. ఆమె గొంతు మదురంగా అన్పించింది తనకి.

"మీపేరు రమేష్ కదూ" అంది.

"అవును" అన్నాను. టేబిల్ మీద వున్న పుస్తకంపై చూసి చెప్పిందనుకున్నాను.

ఎంత ఆలోచించినా ఆమె ఎవరో గుర్తుకు రాలేదు. అదే విషయం ఆమెతో చెప్పాను. ఆమె నవ్వింది. అలా అడిగి వుండాల్సింది కాదనుకున్నాను. ఎవరన్నా దూరం బంధువేమో అనుకున్నా. నాగురించి చాలా విషయాలు అడిగి తెల్సుకుంది. దాంతో ఇదివరలో పరిచయం వున్న మనిషికాదు అన్న విషయం అర్థమైంది.

ఆమె గురించి కొన్ని ప్రశ్నలు అడిగాను. సమాదానాలు చెప్పింది. బి.య్యే. చదువు మధ్యలో ఆపేసిందని, వారాసిగూడలో వుంటున్నట్టు చెప్పింది. ఆమెతో మాట్లాడుతుంటే ఒంటరి తనం పోయినట్టు అన్పించింది. ఆమె గురించి ఓ నిర్ణయానికి వచ్చాను. చొరవ తీసుకోవాలి. ఆలశ్యం చెయ్యకూడదనుకున్నాను. కాఫీ త్రాగి, బిల్ చెల్లించి బయటకు వచ్చాం. ఎనిమిది దాటింది. కాస్త చలిగా వుంది. దగ్గర దగ్గరగా నడుస్తున్నాం. ఇంత దగ్గరగా ఆడవాసన ఎప్పుడూ రుచి చూసి ఎరగని తనకి మనస్సంతా హాయిగా, తేలిపోతున్నట్టుగా అన్పించసాగింది. ఏదో మాట్లాడుతూ నడుస్తున్నాం. కొద్దిసేపటికి-

"యూనివర్సిటి హాస్టల్స్ ఎలావుంటాయి. ఎప్పుడూ చూడలేదు" అంది. ఇక ఏమాత్రం ఆలశ్యం చెయ్య కూడదు.

"మా రూంకి వెళ్దాంరండి చూద్దురుకాని" అన్నాను ధైర్యంచేసి.

"పదకొండు లోపు నేను ఇంటికి వెళ్ళిపోవాలి మరి" అంది.

"ఆటోలో వెళ్దాం. త్వరగా వెళ్ళొచ్చు. అక్కడి నుంచి వారాసిగూడ దగ్గరే కదా"

'సరే'నంది ఆమె.

ఇద్దరమూ దగ్గర దగ్గరగా ఇంకా ముందుకు నడిచాం. ఆటో దొరుకలేదు. అందుకని ఇంకా కొంత దూరం నడ వాల్సి వచ్చింది. ఆమె కొంగు తాకితేనే నాలో ఎంతో వేడి పొంగుతుంది. మనస్సు ఆనందంతో వూగిపోతుంది. నా చేతివేళ్ళు ఆమె చేతికి తగలగానే ఆమె అలాగే పట్టుకుంది. వెచ్చగా, హాయిగా ఆనందంగా అన్పించ సాగింది. ఏదో అనుభూతి. చాలాకాలంగా నలుగుతున్న అసంపూర్తి గీతాన్ని పూర్తిచేసిన సంతృప్తి. రోడ్డుమీద అలా నడుస్తుంటే ఎవరైనా చూస్తే అని భయమేసింది. కాని నాకు నేను ధైర్యం చెప్పుకున్నాను.

"చెయ్యి అలా వణుకుతుందేమిటి" అంది సిగ్గేసింది.

"చలిగా వుంది కదా" అన్నాను సర్దుకుంటూ.

ఇలా తిరగడం ఆమెకు సరదానా, లేక డబ్బులేమన్నా అవసరం వున్నాయా, ఆలోచనలు తనలో. అయినా తను తప్పుగా ఆలోచిస్తున్నాడేమో. ఆమెకి అలాంటి ఆలోచన వుందో లేదో.

"ఈ చలిలో మీ చెయ్యి వెచ్చగా హాయిగా వుంది"



**ప్రేమ**

"గాంధీగారు అందర్నీ ప్రేమించమన్నారు కదా! మరి నేను ప్రేమిస్తే ఎందుకు కొట్టారో అర్థం కావడం లేదు."
"ఇంతకీ ఎవర్ని ప్రేమించావు?"
"పక్కింటి రాధని."

—షేక్ కరీముల్లా (బాపట్ల)

అన్నాను కాస్త గొంతు సర్దుకుని.

"మెదటిసారా?" అంది ఆమె.

అర్థంకాలేదు నాకు.

"మీకు"

నవ్వింది. సమాధానం చెప్పలేదు.

డబ్బుల గురించేనేమో. ఏదో తెల్సుకోవాలనుంది. ఏమైనా ఈ రాత్రికి ఆమెని వదులుకోవాలని లేదు.

"డబ్బులకోసమేనా" అడిగాను.

"అవును"

"ఎంత కావాలి"

"ఓ వంద రూపాయిలు"

ఆగివున్న ఆటో కన్పిస్తే, ఎక్కడికి వెళ్ళాలో చెప్పి కూర్చున్నాం. మనస్సంతా ఒంటరిగా వుంది. ఆమెని వదులుకోవాలని లేదు. కోరికలు విజృంభిస్తున్నాయి. ఆటో వేగరిగా యూనివర్సిటీ వైపు వెళ్తుంది. ఇద్దరమూ కబుర్లలో పడ్డాం. ఆమె చేతుల్ని నాచేతుల్తో పట్టుకుని కూర్చున్నాను. పదిహేను నిముషాల్లో ఆటో యూనివర్సిటి ప్రెస్ దగ్గరకు చేరింది. ఆటోని అక్కడే ఆపి డబ్బులు ఇచ్చేసి ఇద్దరమూ ఆటో దిగాము. లైటు వెలుగులు తప్ప ఎలాంటి సందడి లేదు. రూం తాళం తీసి లోనికి నడిచాం. టేబుల్ ల్యాంప్ ఇంకా వెలుగుతూనే వుంది. ఫ్యాన్ ఇంకా తిరుగుతూనె వుంది. ఆమె గదినంతా పరీక్షగా చూసి నావైపు వింతగా చూసింది.

సాహిత్యం గురించి, యూనివర్సిటీ, హాస్టల్ గురించి చెప్పాను.

ఆడవాళ్ళ గురించి, కుర్రాళ్ళ గురించి, సినిమాల గురించి చెప్పింది ఆమె. ఈ టైంకి మా గదివైపు ఎవరూ రారన్న ధైర్యం వున్నా, మనస్సు లోపల ఎక్కడో భయం పీకుతూనే వుంది.

అరగంట గడిచాక ఆమె నడుముచుట్టూ చెతులేసి తలుపు పెట్టాను. నాగుండెలు కొట్టుకుంటున్న ధ్వని నాకు విన్పిస్తూనే వుంది. ఏదో మత్తు ఆవరించినట్టుగా వుంది.

మంచం మీద ఇద్దరమూ వచ్చి కూర్చున్నాం. టేబిల్ ల్యాంప్ ఆర్పేసింది ఆమె.

రూం అంతా వేడెక్కిపోయింది. నాకు తెలియకుండానే నాచేతులు ఆమెలోని ఏవో భాగాల్ని తడుముతూనే వున్నాయి. పుట్టగానే పాపకి ఏడుపు ఎవరూ చెప్పకుండానే వస్తుందో ఇది అలాగే అన్పించింది నాకు. ఆమె కౌగిలిలో చలి వేడెక్కి పోయింది. ఎన్నోయుగాల అనుభూతి, కొన్ని నిముషాలు మెదడులో ఏమీ ఆలోచనలు లేవు. నెరుడా లేదు, శ్రీశ్రీ లేదు. ఈలియట్ లేదు, ఎజ్రాపౌండ్ లేదు కార్లమార్క్స్ లేదు, ఉదయాల్లేవు, సాయంత్రాలు లేవు. అసంపూర్తిగీతం లేదు. అసంపూర్తి కథలేదు. ఏమీలేదు ఒక్క ఆనందంతప్ప. నరాల తీపి బాధతప్ప. అనిర్వచనీయమైన అనుభూతి తప్ప.

కొన్ని నిముషాల తర్వాత మామూలు పరిస్థితిలోకి వచ్చాను. మెదడు ఆలోచించడం మొదలు పెట్టింది. ఆమె డబ్బులు అడిగితే ఎలా అన్న ఆలోచన. ఏదో గిల్టినెస్. ఆమె మంచంపై నుండి లేచి బట్టలు సర్దుకుంది. నేనుకూడా సర్దుకున్నాను కాని డబ్బులు ఎలా ఎలా ఇదే ఆలోచన. మనస్సంతా ఒకటే బాధ, వెలితి. టేబిల్ ల్యాంప్ వెలిగించింది ఆమె. అద్దంలో మొఖం చూసుకుని వెంట్రుకలు సరిచేసుకుంది. వెళ్ళడానికి రెడీ అవుతంది.

ఓ రెండు నిముషాలు గడిచాక

"డబ్బులివ్వండి నేను వెళ్తాను" అంది.

బుక్‌షెల్ వద్దకు వెళ్ళి ఈలియట్ కలెక్టడ్ వర్క్స్, చలం మ్యూజింగ్స్, శ్రీశ్రీ లండన్ మహాప్రస్థానం పుస్తకాలు తీసి ఆమెచేతిలో పెట్టి.

"నేనెంతో ప్రాణప్రదంగా చూసుకునే ఈ పుస్తకాలు మూడు వందల రూపాయలకన్నా ఎక్కువ విలువ చేస్తాయి. ఇవి తీసుకెళ్ళండి. ఇప్పుడు నాదగ్గర డబ్బు లేమీ లేవు" అన్నాను.

కొన్ని క్షణాలు గడిచాక, అసహ్యమైన చూపువిసిరి, ఆ పుస్తకాల్ని నామొఖం మీద విసిరికొట్టి. వెనక్కి చూడకుండా, తలుపు తీసుకుని ఆమె వెళ్ళిపోయింది. ఆమె విసిరిన చూపు తేజాబై నా మనస్సుని కోరికేసింది. నామీద నాకే అసహ్యం వేసింది. నామీద నాకే కోపం వేసింది. ◆

